ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -289 పేజీలు - 08 వెల - 06/- మంగళవారం 21 జనవరి 2025

## ఏపీలో ఐపీఎస్ ఐఏఎస్ అధికారులకు
# పోస్టింగులు, బదిలీలు




**జనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :**
ఏపీలో భారీ ఎత్తున ఐఏఎస్ అధికారులకు పోస్టింగులు, బదిలీలు జరిగాయి. 25 మంది ఐఏఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది.. సీఆర్డీఏ కమిషనర్ గా కన్నబాబును నియమించారు. ముఖ్యమంత్రి ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్ ను నియమించారు. ఆయనకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగానూ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఏపీలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగింది. రాష్ట్రంలో ఒకేసారి 27 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేశారు. వీరిలో కొందరిని ప్రస్తుతం వారు ఉన్న పోస్టులోనే తిరిగి కొనసాగిస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సీఎస్ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేశారు. మిగతాది 2లో...


## జన్మభూమి కోసం
# పాటుపడండి
### జ్యూరిచ్ పారిశ్రామికవేత్తల సదస్సులో చంద్రబాబు

కర్మభూమిని, జన్మభూమిని మరవ వద్దని ఎపి సిఎం చంద్రబాబు ప్రవాసాంధ్రులను కోరారు. తెలుగుజాతి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఉన్నచోట ఉంటూనే అక్కడి దేశ అభివృద్ధితో పాటు, కన్నభూమి అభివృద్ధికి కూడా తోడ్పడాలని అన్నారు. ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు అన్నారు. అందుకే రాజకీయాల్లోకి వచ్చేలా యువతను ప్రోత్సహించి నట్లు చెప్పారు. రాష్టానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన ఆయన జ్యూరిచ్‌లో అక్కడి పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు.

- ఐటి కోసం ఆనాడు పడ్డ కష్టానికి ఫలితం దక్కింది
- సత్య నాదెళ్ల లాంటి వారు మైక్రోసాఫ్ట్ సిఇవో కాగలిగారు
- కన్నవూరు కోసం పాటుపడేలా ముందుకు రండి
- మరో జన్మంటూ ఉంటే తెలుగువాడిగా పుడతా



## రాహుల్‌గాంధీకి ఊరట
### క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు




న్యూఢిల్లీజనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది.

# గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు



- ఆదాయ ప్రాతిపదికతతోపాటు జనాభా ప్రాతిపదికనను జోడించి కొత్త గ్రేడ్లు
- గ్రేడ్లు ఆధారంగా సిబ్బంది కేటాయింపు
- గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందితో సమన్వయం
- అధ్యయనం చేసి సిఫార్సులు చేసేందుకు కమిటీ
- ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కల్యాణ్

**జనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :**
గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూడాలని, దీనికోసం సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానానికి, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. మిగతాది 2లో...



# ఎవరూ మాట్లాడవద్దు
### నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలంటూ డిమాండ్లు... టీడీపీ హైకమాండ్ కీలక ఆదేశాలు
### బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆదేశం

**జనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :**
ఏపీ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలంటూ డిమాండ్లు పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీరియస్ అయిన టీడీపీ హైకమాండ్ కీలక ఆదేశాలు జారీ చేసింది. అత్యుత్సాహం వద్దని, ఈ అంశంపై ఎవరూ మాట్లాడొద్దని పార్టీ నేతలను ఆదేశించింది. మీడియా ముందు ఎవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేసింది. ఏ అంశమైనా కూటమి నేతలు కూర్చొని మాట్లాడుకుని, నిర్ణయం తీసుకుంటారని తెలిపింది. వ్యక్తిగత అభిప్రాయాలను బయటకు వెల్లడించవద్దని పేర్కొంది. నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ల నేపథ్యంలో జనసేన వర్గీయుల నుంచి కౌంటర్ అటాక్ మొదలయింది. "లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయండి... అందులో తప్పేమీ లేదు... పవన్ కల్యాణ్ ను సీఎం చేయండి" అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధిష్ఠానం సీరియస్ అయింది. అత్యుత్సాహం వద్దంటూ టీడీపీ నేతలకు సూచించింది.

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం
### ప్రమాణం చేయించిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తి
### తొలుత ప్రమాణం చేసిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్
### హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్...ముఖేశ్ అంబానీ



వాషింగ్టన్,జనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :: అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్ రోటుండాలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు, అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 78 ఏళ్ల ట్రంప్ చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ప్రమాణం చేయించారు. 1861లో అబ్రహాం లింకన్ ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలో పట్టుకొని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ కంటే ముందు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు.

# ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ...

- జ్యూరిచ్ లో మంత్రి లోకేశ్ ను కలిసినద స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులు
- వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన లోకేశ్
- జ్యూరిచ్ లో స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ తో కీలక సమావేశం
- అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఎదుగుతోందన్న లోకేశ్




జ్యూరిచ్,జనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :ఆంధ్రప్రదేశ్ లో ప్రొఫెషనల్ గోల్ఫర్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా ప్రామాణిక గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్... స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ప్రతినిధులను కోరారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు జ్యూరిచ్ వెళ్లిన మంత్రి లోకేశ్ తో స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు స్ట్రాటజిక్ గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫణి శ్రీపాద మాట్లాడుతూ... ప్రతిపాదిత ప్రపంచ స్థాయి గోల్ఫ్ సిటీ ఏపీలో ఏర్పాటైతే రాష్ట్రంలో పర్యాటకంతోపాటు ఆర్థికాభివృద్ధి చెందడమేగాక ప్రపంచ క్రీడా గమ్యస్థానంగా ఏపీ మారుతుందని అన్నారు. ప్రధాన నగరాల్లో ప్రణాళికాబద్ధమైన %ా+ూా% బ్రాండెడ్ గోల్ఫ్ కోర్సులను ప్రారంభించేందుకు భారతీయ కంపెనీలతో తాము భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. మిగతాది 2లో...

# జగన్ బెయిల్ రద్దు కేసులో కీలక పరిణామం
### ధర్మాసనాన్ని మార్చిన సుప్రీం కోర్టు
### - విచారణ 27వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ,జనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :
జగన్ బెయిల్ రద్దుకు సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మరోసారి మార్చింది. ప్రస్తుతం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం ఈ కేసులను విచారణ జరుపుతుంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనానికి జగన్ కేసుల ట్రయల్ విచారణను మారింది మిగతాది 2లో...



# రేషన్ బియ్యం అక్రమ రవాణాకు
# అడ్డుకట్ట పడేది ఎప్పుడో..?

**బనగానపల్లె: జనవరి 20 రిపబ్లిక్ న్యూస్:**
బనగానపల్లె నియోజకవర్గం లో రేషన్ బియ్యం అక్రమ రవాణా చాప కింద నీరులా విస్తరిస్తోంది. పేదవాడి ఆకలి తీర్చడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల ఖర్చుపెట్టి ప్రజలకు రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని నిరుపేదలకు పంపిణీ చేస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసేవాళు గ్రామానికి ఇంతమందిని ఏర్పాటు చేసుకొని ప్రజలనుండి పడి బియ్యం 20 నుండి 25 రూపాయలు కొనుగోలు చేసి రేషన్ బియ్యాన్ని అక్రమంగా వాహనాలలో బేతంచెర్ల పట్టణానికి తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బనగానపల్లె నియోజకవర్గం లో స్థానికంగా ఉన్నవారికి ఎంతో కొంత రోజువారి కూలి ఇచ్చి రేషన్ బియ్యాన్ని సేకరించి వాహనాలలో తరలించి అక్కడి నుండి కర్ణాటక నెల్లూరు ఇంకా సుదూర ప్రాంతాలకు రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్నట్లు ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట ఎప్పుడు పడుతుందోనని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.



బేతంచెర్ల పట్టణంలో కొంతమంది అక్రమ రేషన్ బియ్యం వ్యాపారస్తులు అక్కడే స్థానికంగా ఏర్పడి బనగానపల్లె నియోజకవర్గం నుండి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు గానీ ఇంకా పోలీస్ అధికారులు కానీ అక్రమ రేషన్ బియ్యం సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
# మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రిని చేయాలి

## -వై.నాగేశ్వరరావు యాదవ్

**కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సంగం రాష్ట్ర కన్వీనరు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుఈరోజు కర్నూలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మంత్రివర్యులు నారా లోకేష్ గారిని ఉప ముఖ్యమంత్రి చేయాలని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వరరావు యాదవ్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ - కుప్పం నుంచి మొదలుకొని శ్రీకాకుళం వరకు ఆంధ్రప్రదేశ్లో సుదీర్ఘ పాదయాత్ర చేసి ఆంధ్రప్రదేశ్



ప్రజల యొక్క కష్టసుఖాలను తెలుసుకొని ప్రతి ఒక్కరి బాగోవులను ప్రతి ఒక్క జిల్లాలో భార్య బహిరంగ సభలను ఏర్పాటు చేసి ప్రజల,జిల్లా,మండల గ్రామాల పురోగతి, గత ప్రభుత్వ హయాంలో జరిగిన దాడులు అరాచకాలను తెలుసుకుంటూ ముందుకు వచ్చి సాగారు. నారా లోకేష్ ముఖ్యమంత్రి ఐతే తప్ప రాష్ట్రం బాగుపడదు. ఈనాడు లేని విధంగా తెలుగుదేశం పార్టీకి కొత్త టెక్నాలజీ తో ప్రతి సామాన్య కార్యకర్తలకు కూడా న్యాయం జరిగే విధంగా సరికొత్త విధానాలను తీసుకొచ్చారు. అదేవిధంగా బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం బీసీలకు ప్రత్యేక ప్యాకేజ్ బీసీలపై ఆయనకున్న ప్రేమ,ఆప్యాయతను తెలియజేస్తుంది. తెలుగుదేశం పార్టీలో ప్రతి సామాన్య కార్యకర్తలకు మేమున్నామన్న భరోసాను కల్పించింది నారా లోకేష్ బాబు గారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎలక్షన్లలో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గిస్తే కానీ ఇప్పుడు నారా లోకేష్ బాబు గారు 24 శాతం ఉన్న రిజర్వేషన్లను 34 శాతానికి కల్పిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసే వ్యక్తి నారా లోకేష్ బాబు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు వెళుతున్న విద్యార్థులకు
# సీజనల్ హాస్టలను ఏర్పాటు చేయాలి- ఎస్ఎఫ్ఐ

**కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం లో చదువుతున్న విద్యార్థులంతా వాళ్ల తల్లిదండ్రులతో విద్యార్థులు వలసలకు వెళ్లకుండా సీజనల్ హాస్టల్లో ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీగా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లా మాట్లాడుతూ విద్యార్థులు చదువులను మధ్యలోనే వదిలేసి తల్లిదండ్రులతో కలసి వలసలకు పోతున్నారని వాటిని నివారించటంలో అధికారులు విఫలం చెందారని అన్నారు. జిల్లాలో ప్రధానంగా కోసిగి, పెద్ద కడుబూరు, మంత్రాలయం మండలాలలోని చిన్నబుంపల్లి, కందుకూరు, దుద్ది, దొడ్డి గెలగల్, జంపాపురం, కడదొడ్డి నుండి ఇతర ప్రాంతాలకు తల్లిదండ్రులతో కలిసి వలసలు వెళుతున్న విద్యార్థులతో ఆదివారం సాయత్రం 9 గంటల సమయంలో ఎమ్మిగనూరులోని %నూ% పెట్రోల్ బంక్ నందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వలసలు వెళుతున్న వారిని కలసి మాట్లాడడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులలు మతో



మాట్లాడుతూ మా గ్రామాలలో హాస్టల్ లు లేకపోవడం వల్ల మా పిల్లలకు ఇంటిదగ్గర అన్న పెట్టడానికి లేకపోవడంతో మా వెంట తీసుకెళున్నామని చెప్పడం జరిగిందన్నారు. కొంతమంది పిల్లలు తమ కుటుంబ పరిస్థితులు బాగా లేకపోవడంతో మేము వలసలకు వెళ్తున్నామని అన్నారు. ఇందులో ఎక్కువ శాతం మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఎక్కువ మంది ఉండటం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఒక వైపు అధికారులు సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేస్తున్నాము పేపర్లకు ఫోజులు ఇస్తున్నారు తప్ప క్రింది స్థాయిలో విద్యార్థులు వలసలకు వెళ్ళకుండా చర్యలు తీసుకోవటంలో అలసత్వం వహిస్తున్నారు అని అన్నారు కాబట్టి తక్షణమే వలసలు వెళ్తున్న విద్యార్థులకు తిరిగి పాఠశాలల్లో చేర్పించి వలసల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రంలో, ప్రధాన గ్రామ పంచాయతీలలో సీజనల్ హాస్టల్లో ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, తల్లితండ్రులలో విద్యార్థులలో సీజనల్ హాస్టల్ లో ఏర్పాటు చేస్తున్నాం విద్యార్థులు ను వలసలకు తీసుకు వెళ్లకండి అని ప్రచారం చేసి చైతన్యం చేయాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ఇక్కడ అవసరమైతే అక్కడ సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయండి అదేవిధంగా విద్యాశాఖ అధికారులు గ్రామాలకు వెళ్లి విద్యార్థులు తల్లిదండ్రులను చేతనం చేయండి అని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి గర్ల్స్ కన్వీనర్ సంయుక్త ,ఎస్ఎఫ్ఐ నగర నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనీసం కంటైనర్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయండి

## -కర్నూలు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యం

**కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూల్ కేంద్రంలో కంటైనర్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా కోరారు. సోమవారం ఉదయం కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి దేశానికి సేవలు అందించిన ఎంతోమంది నాయకుల చరిత్ర కర్నూలుకు ఉందని , కానీ కర్నూల్ కేంద్రంలో ప్రెస్ క్లబ్ లేకపోవడం బాధాకర విషయం అన్నారు. ఎంతోమంది జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు దీక్షలు, ధర్నాలు నిరసన చేసిన కొంతమంది నాన్ లోకల్ జర్నలిస్టుల ఒత్తిడి మేరకు జిల్లా కలెక్టర్లు అడుగులు ముందు వెయ్యలేకపోయారు అని తెలిపారు . గత కలెక్టర్ వీర



పాండ్యన్ ఆధ్వర్యంలో జరిగిన తుంగభద్ర పుష్కరాల విజయవంత సభలో కర్నూల్ కేంద్రంలో ఐదు ,ఆరు నెంబర్లు క్వార్టర్స్ కేటాయించడం జరిగిందన్నారు .కానీ ఫైలు కదల్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కర్నూల్ కేంద్రంలో తక్కువ ఖర్చుతో కూడిన కంటైనర్ తో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని అందుకు కర్నూలు సమాచార పౌర సంబంధాల శాఖ ఆవరణలో 10 సెంట్లు స్థలం కేటాయిస్తే, అందులో ఐదు సెంట్లు ప్రెస్ క్లబ్ కు మరో ఐదు సెంట్లు వివిధ ప్రాంతాల నుండి వచ్చే పాత్రికేయులకు విశ్రాంతి తీసుకునేందుకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ప్రెస్ క్లబ్ వల్ల సామాన్యుల కష్టాలు చెప్పుకునేందుకు వేదిక అవుతుందని ఆయన తెలిపారు. దీనిపై కలెక్టర్ తన వినతిపత్రానికి సమాధానం చెబుతూ ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ మరియు కర్నూలు సమాచార పౌర సంబంధాల శాఖ డిడి సమావేశమై నిర్ణయం తీసుకొని తగు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారని కొత్తూరు సత్యనారాయణ గుప్త తెలిపారు.

# శ్రీ భీరప్ప స్వామి దేవాలయ నిర్మాణం నకు
# లక్ష పదివేలు విరాళాం

**కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పెద్దపాడు రోడ్డులోని ఆదర్శ పాఠశాల పక్కన నిర్మాణం లో ఉన్న శ్రీ భీరప్ప స్వామి దేవాలయ ప్రాంగణం లో 350 టిప్పర్ల మట్టి తోలేందుకు తమవంతు సహాయంగా దాత సోమవారం గుడి ప్రాంగణం లో జరిగిన సమావేశం లో




కొడితం శివప్రసాద్ రెడ్డి ఒక లక్ష పది వేల రూపాయలు విరాళంగా కమిటీ సభ్యులు మరియు కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కే. రంగస్వామి టీ.పాల సుంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు కోశాధికారి కే. సి. నాగన్న,గుడిసె శివన్న. కొత్తపల్లి దేవేంద్ర. నగర అధ్యక్షులు . తవుడు శ్రీనివాసులు.బి. సి.తిరుపాల్ పెద్దపాడు పుల్లన్న,పెద్ద బీచుపల్లి,కే. హరిదాసు . పర్ల చిరంజీవి, కే. రామకృష్ణ, కే. వీరన్న, మద్దిలేటి, కే నాగయ్య,రంగస్వామి తదితరుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కే.రంగస్వామి గుడిసె శివన్న మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ మరియు విద్యార్థుల హాస్టల్ నిర్మాణమునకు దాతలు ముందుకు వచ్చి విరాళాలను ఇవ్వాలని పిలుపునిచ్చారు.అనంతరం కొడితం శివ ప్రసాద రెడ్డి ని జిల్లా నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# ఇంటిపట్టాలకు రాళ్లు పాతాలి- లక్ష్మన్న



**కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్)**
అధికారులు ఇచ్చిన ఇంటి పట్టాలకు సరిహద్దులు వేయాలని భాదితులుకర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. కర్నూలు సమీపంలోని బీ. తాండ్రపాడు గ్రామంలో 2013 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు1300 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇచ్చారని వాటికి సంబంధించిన సరిహద్దులు (రాళ్లు) ఏర్పాటు చేయలేదని వారు తెలిపారు. పట్టాలు ఇచ్చి 13 సంవత్సరాలు అయినా ఇంతవరకు అధికారులు, స్థానిక ఎమ్మెల్యేల నిర్లక్ష్యం కారణంగా తమ సమస్యలు పరిష్కారం కాలేదని బి. తాండ్రపాడు గ్రామ నాయకులు లక్ష్మన్న తెలిపారు. కూటమి కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి, కోడుమూరు తెదేపా ఇంచార్జి విష్ణు వర్ధన్ రెడ్డి స్పందించి పట్టాలకు సంబంధించిన స్థలాల్లో రాళ్లు పాతించాలని కోరారు.

# సమస్యలు సమన్వయంతో పరిష్కరించాలి





**కర్నూలు ప్రతినిధి జనవరి20(రిపబ్లిక్ న్యూస్)**
కాలనీల్లో ఏర్పడే చిన్నపాటి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఎప్పటికప్పుడు పరిష్కారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన వడ్డేగిరి, బుధవారపేట, ఏ.క్యాంపు, జోహరపురం ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. వివిధ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, పలు కాలనీల్లో పలు సమస్య ప్రదేశాలను కమిషనర్ పరిశీలించారు. కొండారెడ్డి బురుజు వద్ద మ్యాన్‌హోల్‌పై వెంటనే మూత పెట్టించాలని, బుధవారపేట, ఏ.క్యాంపుల్లోని ప్యాకెట్ పార్కుల్లో అభివృద్ధి పనులు, జోహరపురం నందు మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఈ మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాలలో అక్రమ
# వసూళ్లపై విచారణ చేయాలి- పి.ఎస్.ఎన్



**కర్నూలు ప్రతినిధి జనవరి 20 రిపబ్లిక్ న్యూస్**
సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజు , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్, స్పెషల్ ఫీజు పేరుతో కర్నూలు జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలలో అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్య పరిష్కార వేదికలో కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో పిఎస్ఎన్ జిల్లా కన్వీనర్ అమర్ కో-కన్వీనర్ మనోహర్ జిల్లా నాయకులు శంకర్ మాట్లాడుతూ సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజు , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్, స్పెషల్ ఫీజు పేరుతో కర్నూలు జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలలో అక్రమంగా ఒక్కో కాలేజీ ఒక్కోరకంగా 1200 నుండి 1500 వరకు వసూలు చేస్తూ ఇంతే కాకుండా ప్రాసెసింగ్ ఫీజు పేరుతో 20 నుండి 50 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని అన్నారు ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఫీజు పేరుతో మొదటి సంవత్సరం విద్యార్థులకు 10 నుంచి 15 వేల రూపాయలు ఆ తర్వాత 2,3,4సంవత్సరం విద్యార్థులకు ప్లేస్మెంట్ కావాలంటే 10 వేలు ప్లేస్మెంట్ వద్దు అనుకుంటే 5 వేలు కనీసం వీటికి రిసిప్ట్ కూడా ఇవ్వకుండా లక్షల రూపాయలు అక్రమంగా విద్యార్థుల నుంచి దండుకున్నారని వాపోయారు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలలో వసూళ్లు చేస్తున్నారు ఒక్కసారిగా 5నుండి10 వేలు కట్టాలంటే పేద విద్యార్థులు కట్టలేక డ్రాప్ అవుతున్నారు. ఈ కళాశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము. కార్యక్రమంలో జిల్లా నాయకులు తరుణ్, సాయినూరజ్ పాల్గొన్నారు.



# ముగిసిన సంక్రాంతి సెలవులు... బడిబాట పట్టిన విద్యార్థులు

**కర్నూలు ప్రతినిధి జనవరి 20(రిపబ్లిక్ న్యూస్)**
సంక్రాంతి పండుగ సెలవులు ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం విద్యార్థులు బడిబాట పట్టారు. సెలవుల్లో సందడి చేసిన చిన్నారులు సెలవులు ముగియడంతో వారివారి పాఠశాలలకు వెళ్లారు.

# స్టేడియంలో పారా స్పోర్ట్స్




**కర్నూలు ప్రతినిధి జనవరి 20 రిపబ్లిక్ న్యూస్**
విభిన్న ప్రతిభావంతులకు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో క్రీడా పోటీలు నిర్వహించారు. నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో ఈపోటీలను ఏపీఎస్పీ బెటాలియన్ డిఎస్పీ మహెబూబ్ బాష ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతుల్లో దాగివున్న ప్రతిభను బయటకు తీసేందుకు ఈక్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప తెలిపారు. జిల్లాలో ప్రతిభకనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపుతోపాటు ఉద్యోగ అవకాశాలు వస్తాయని డిఎస్పీ మహెబూబ్ బాష తెలిపారు.

## రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారిగా రుద్రారెడ్డి



**కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూల్ స్పోర్ట్స్ విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ బాల్స్ సంఘం ఎన్నికల్లో హ్యాండ్ బాల్ కర్నూల్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న డాక్టర్ రుద్ర రెడ్డి నీ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
రుద్రా రెడ్డి ఎన్నిక పట్ల జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు కేఈ జగదీష్ కుమార్, శ్రీనివాసులు,ఈశ్వర్ నాయుడు,అవినాష, శ్రీధర్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రుద్ర రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర సంఘం నాయకులు తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆనందదాయకం అన్నారు. రాష్ట్రంలో హ్యాండ్ బాల్ కీడుతో పాటు క్రీడాకారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

# కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజుకు వినతిపత్రం సమర్పించిన అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు



**కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్)**
జగజిత్ సింగ్ దల్లేవాల ప్రాణాలను కాపాడాలని రైతులకు గిట్టుబాటు ధర చట్టం సి2ం 50 శాతం ప్రకారం పార్లమెంటులో చట్టం చేసి వ్యవసాయాన్ని కాపాడాలని కర్నూలు జిల్లా అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈరోజు పంచలింగాల గ్రామంలో పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజు స్వగృహంలో రైతు సంఘాల నాయకులు కలుసుకొని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు రైతు కూలీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు రైతు స్వరాజ్య వేదిక నాయకులు పోతుల శేఖర్ మాట్లాడుతూ 2021 వ సంవత్సరంలో రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా 365 రోజులకు పైగా ఆందోళన చేసిన సందర్భంగా 750 మంది రైతులు చనిపోయారు వారందరికీ నష్టపరిహారం ఇస్తానని చెప్పిన నరేంద్ర మోడీ ఇప్పటివరకు ఇవ్వలేదు రైతాంగానికి సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయం పైన 50 శాతం ఇస్తానని చెప్పి కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికే అధిక పెట్టుబడుల వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోతుండగా పుండు మీద కారం మాదిరి మోటార్లకు మీటర్లు బిగిస్తామని అధిక భారం వేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని జీవో నెంబర్ 70 తీసుకువచ్చి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని చెప్పి ఒత్తిడి చేయడం క్షవ్యంతవ్యం కాదని వారు అభిప్రాయపడ్డారు స్మార్ట్ మీటర్ల జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం యొక్క న్యాయమైన సమస్యలపై రైతు నాయకుడు జగదీష్ సింగ్ దల్లేవాల 56 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించకపోవడం రైతు వ్యతిరేకత ప్రభుత్వంగా స్పష్టంగా అర్థం అవుతుంది అని వారు తెలిపారు రైతులకు గిట్టుబాటు ధర, రుణ విముక్తి చట్టం, మోటార్లకు మీటర్లు పెట్టి విధానం రద్దు రద్దు చేయడం రైతులకు నష్టం కలిగించే వ్యవసాయ చట్టాలు పార్లమెంట్లో వెనక్కు తీసుకోవాలని రద్దు చేయాలని పోరాటం చేసిన సందర్భంగా చనిపోయిన వారందరికీ ఎక్స్గ్రేషియా చెల్లించాలని రైతు నాయకుడు జగదీష్ దల్లే వాళ్ళ ప్రాణాలను కాపాడాలని రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలని సమస్యలపై పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో ప్రభుత్వాన్ని నిలదీయాలని ఎంపీ నాగరాజు గారికి విజ్ఞప్తి చేశారు ,ఎంపీ నాగరాజు స్పందిస్తూ న్యాయమేనా సమస్యలపై పార్లమెంటులో నినదిస్తానని రైతు నాయకులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కర్నూలు మండలం రైతు సంఘం నాయకుడు ఆంజనేయులు, తాండ్రపాడు మాజీ సర్పంచ్ రైతు నాయకులు బాలపీరా సిఐటియు నాయకులు హుస్సేనయ్య ,రైతు నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోపాల్, నరసింహ ,భాష తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజీబీ ప్రధాన కార్యాలయం కడప లోనే కొనసాగించాలి



కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నాలుగు గ్రామీణ బ్యాంకులు కలిసి ఒకే గ్రామీణ బ్యాంకుగా ఏర్పడుతున్నందున, కడపలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయన్ని కొనసాగించాలని సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ ప్రతినిధులు బైరెడ్డి రాజశేఖర రెడ్డ మాజీ ఎమ్మెల్యే , కలసి విన్నవించడం జరిగింది.కడప ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్నటువంటి ఏ పీ జీ బీ మిగతా గ్రామీణ బ్యాంకులతో పోలిస్తే అతి పెద్దది కావడం, గతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలోనే సొంత భవనం కలిగి ఉండడం, దక్షిణ భారత దేశంలో ఏ గ్రామీణ బ్యాంకు కు లేనటువంటి కరెన్సీ చెస్ట్ సౌకర్యం కలిగి ఉండడంతో పాటు అత్యంత వెనుకబడిన ప్రాంతంలో ఉండడం వలన ప్రతిపాదిత గ్రామీణ బ్యాంకు కడప లోనే కొనసాగించడం అత్యంత ఆవశ్యకమని కోరడం జరిగింది.నూతనంగా ఏర్పడబోతున్న, ఈ గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం, కడప నుండి అమరావతికి తరలిపోతుందన్న ఆందోళన, ఈ ప్రాంత ప్రజల్లో వుంది. అత్యంత కరువు ప్రాంతాల్లో పనిచేస్తున్నప్పటికీ, అత్యధిక లాభాలు, అత్యధిక నిలువలు మరియు వ్యాపారంతో, ప్రత్యేకంగా వెనుకబడిన వర్గాలకు రుణాలు ఇవ్వడంలో, కీలకపాత్ర పోషిస్తున్న గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం తరలిపోవడమనేది, ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం తప్పక చూపుతుంది. మిగతా ప్రాంతాలతో పోల్చి చూసుకుంటే, వెనుకబడిన రాయలసీమలో ఎటువంటి ముఖ్యమైన కార్యాలయములు కానీ సంస్థ యొక్క కార్యాలయాలు లేకపోవడం, మిగతా ప్రాంతంలో అనేక కార్యాలయాలు కలిగి ఉండడమనేఅంశాల్ని పరిగణలోకి తీసుకొని... నూతనంగా ఏర్పడబోయే గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని ఇక్కడ ప్రజల ఆకాంక్షగా వున్నది. కాబట్టి, ఈ అంశం పట్ల దృష్టి సారించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్ళి, కడప నుండి ప్రధాన కార్యాలయం తరలి వెళ్లకుండా చూడగలరని కోరారు.ఇందుకు రాజశేఖర రెడ్డి స్పందిస్తూ, ఖచ్చితంగా తన వంతు కృషిని చేయగలనని, ఉంది CM గారితో మాట్లాడి కడపలోనే హెడ్ క్వార్టర్స్ కొనసాగేలా చూడగలనని చెప్పడం జరిగింది. సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ వెనుకబాటు తనం గురించి ఈ ప్రాంత ప్రజానీకం ఆలోచించాల్సిన ఆవశ్యకత అనివార్యంగా తయారయ్యే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ నాయకులు E.హన్మంత్ రెడ్డి, D. రియాజ్ బాషా, P.సురేష్, MCV రమణా రెడ్డి, K.నాగరాజు, వెంకటేష్, K.రవి తదితరులు పాల్గొన్నారు.

# హైవేలో దారి దోపిడీలో భార్య భర్తపై దాడి



విచారిస్తున్న పాణ్యం పోలీసులు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జయన్న



పాణ్యం, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్): పాణ్యం మండలంలోని భూపనపాడుకు చెందిన దామరకుల జయన్న, భార్య, జయమ్మల పై హైవేలో దారి దోపిడీలో దాడి చేశారు. నంద్యాల నుంచి పాణ్యం వెళ్ళే దారిలో శాంతి రాం హాస్పిటల్ దగ్గరలో ఉన్నటి వంటి మూతపడ్డ విజయ డబ్బా దగ్గర బైక్ పై వెళ్తున్న దంపతులపై దాడి చేసి భార్య భర్తలను విపరీతంగా కొట్టిన యువకులు భార్య మెడలోని మూడు తులాల అరతులం బంగారు గొలుసు, నగదు దోపిడీ జరిగింది. సమాచారం తెలుసుకున్న పాణ్యం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# కార్మికులకు కనీస వేతనాల అమలు చేయని ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టాలి




కర్నూలు ప్రతినిధి జనవరి 20(రిపబ్లిక్ న్యూస్)
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్నటువంటి ఒప్పంద సెక్యూరిటీ గాడ్స్,శాండేషన్,%జూవర్% కంట్రోల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(%ూఞబఎ%) రాష్ట్ర సమితి పిలుపు మేరకు నేడు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ నగర ఉప ప్రధాన కార్యదర్శి టి రామాంజనేయులు అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ ము నెప్ప, రాష్ట్ర కార్యదర్శి జి. ప్రణీత్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్. మునెప్ప మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్నటువంటి శానిటేషన్ సెక్యూరిటీ పురుగుల మందు చల్లేటువంటి ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వము వైద్యారోగ్య శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. కార్మికులకు మూడు నెలల నుండి ఐదు నెలల జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నటువంటి కాంట్రాక్టర్లపై ప్రభుత్వ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. శానిటేషన్ కార్మికులకు జీవో నెంబర్ 549 ప్రకారం 16 వేల వేతనం సెక్యూరిటీ గార్లకు జీవో నెంబర్ 43 ప్రకారం 12900 వేతనం అమలు చేయని ఏజెన్సీలను టెండర్లో పాల్గొనకుండా బ్లాక్లిస్టులో పెట్టాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. పిఎఫ్ చట్టం ప్రకారం ఎంప్లాయ్ షేర్ 12 శాతం యాజమాన్యం చేరు 12 శాతం అమలు చేయని ఏజెన్సీలపై ఒత్తిడి తెచ్చి కార్మికులకు న్యాయం చేయాలని పిఎఫ్ చట్టాన్ని ఉల్లంఘించినటువంటి ఏజెన్సీ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారి సందర్భంగా మాట్లాడారు. ఉచితంగా సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ లు పనిముట్లు కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన చెందారు. వచ్చే టెండర్ లో నైనా పెరిగిన అత్యవసర వస్తువులు ధరలు కనుగొనంగా %జూవర్%కంట్రోల్ కార్మికులకు 18600 జీతాన్ని పెంచాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్అండ్ వర్కర్స్ యూనియన్ (%ూఞఐబఎ%) ఆధ్వర్యంలో కార్మికులతో నిరసనలకు ఆందోళన పూనుకుంటామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్ సీనియర్ నాయకులు %దీశీశ్రీ౯%, రాజు, సురేష్,రామాంజనేయులు, పరశురాము, భాస్కర్, శిరీష, నవీన్ కుమార్ శానిటేషన్ కార్మిక నాయకురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన లెక్చరర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి- ఐద్వా, డివైఎఫ్ఐ

**ఆదోని:: ప్రతినిధి జనవరి 20. రిపబ్లిక్ న్యూస్**
ఆదోని పట్టణంలో ప్రభుత్వ బాలికల కళాశాలలో చదువుతున్న విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగికంగా వేధిస్తున్న లెక్చరర్ ని కఠినంగా శిక్షించాలని ఐద్వా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఎన్ అలివేలు, వై నగేష్ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువులే అమ్మాయిలపై చేతులు వేయడం తాకడం వికార చేష్టలకు పాల్పడుతున్న లెక్చరర్ ని వెంటనే డిస్మిస్ చేయాలి అలాగే అన్ని విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు అసభ్యంగా ప్రవర్తించే ఘటనలపై సమగ్రంగా విచారణ చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు రోజుకు ఒకటి జరగడంతో విద్యార్థినీలను తల్లిదండ్రులు పాఠశాలలకు కళాశాలలకు పంపాలంటే భయపడే పరిస్థితి వస్తుందని దీని ద్వారా మహిళలు చదువుకి దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన చెందారు. మొన్న బనవాసి నేడు ఆదోని ఇలా బయటికి రాని ఘటనలు ఎన్ని ఉన్నాయో అర్థం కావడం లేదని కావున జిల్లా ప్రభుత్వ యంత్రాంగం రెగ్యులర్ గా మహిళ పాఠశాలలను, కళాశాలలను సందర్శించి లైంగికంగా వేధించే వారి వివరాలను విద్యార్థినీలు అధికారులకు పోలీసులకు నిర్భయంగా తెలియజేస్తే వాటిని రహస్యంగా ఉంచి వేధింపులకు పాల్పడే కీచకులపై



కఠినంగా వ్యవహరించాలి మరో ఘటన జరక్కుండా ఉండాలి అంటే అధికార యంత్రాంగం వేగంగా స్పందించి శిక్షలు పడేలాగా చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు వెధవల వల్ల విద్యార్థినీలు చదువుకు దూరం కావాలా అని ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా ఘటనలు జరిగినప్పుడు హడావిడి చేయడం కాకుండా రెగ్యులర్గా విద్యార్థినీల దగ్గరకు వెళ్లి నిర్భయంగా వారి సమస్యలను తెలియజేసే వాతావరణన్ని సృష్టించాలని డిమాండ్ చేశారు.

# జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే
# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

## -డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి.

**కర్నూలు ప్రతినిధి జనవరి 20(రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లా కర్నూల్ మండలం బి తంద్రపాడు లోని క్రెడో స్కూల్ లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శాంత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రెడో స్కూల్లో రోడ్డు భద్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ఐ బి డ్రైవర్లు & అటెండర్లు, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. పిల్లల బస్సు భద్రత, డ్రైవర్ల క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులను ఇంటి నుండి పాఠశాలకు మరియు పాఠశాల నుండి నివాసానికి తీసుకెళ్లడానికి మరియు భద్రతను గూర్చి సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్ నాగరాజా నాయక్, ఎం వి సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వాహనదారులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యం చేసి రహదారి భద్రతలో




తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించరు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. అదే విధంగా కారులో




ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్. నాగరాజ నాయక్, ఎం.వి.సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, ఎన్. గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హోమ్ గార్డ్లు. డైరెక్టర్ ఎస్.బి.కార్తీక్ కుమార్, స్కూల్ ఇంచార్జ్. కె. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరానికి విశేష స్పందన




పాడి రైతుకు మందులు పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారిని అనూష

బండి ఆత్మకూరు ,జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్):- మండల పరిధిలోని భోజనం గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్ అనూష ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ పశువైద్య శిబిరానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరానికి వచ్చిన పశువులకు పశువైద్యాధికారి సిబ్బందితో కలిసి వైద్య పరీక్షలు చేశారు. దూడలు, గేదెల్లో నట్టల నివారణ కోసం మందులు వేశారు. వీటితోపాటు గొడ్డుమోతు పశువులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే గేదెలు దూడలు గొర్రెలకు మందులు స్ప్రే చేయడం, గొర్రెల్లో బొబ్బల వ్యాధి, కోళ్లలో కొక్కెర వ్యాధి తెగులుకు టీకాలు వేయడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం పాడి రైతులకు ఆమె పశుపోషణపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జేవీవో నూర్ అహ్మద్ ఆహాలు అర్జున్ జయశ్రీ శివ శంకర్, సతీష్ గోపాలమిత్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.


# 7 స్టార్స్ ఆర్కెస్ట్రా, రికార్డింగ్ స్టూడియో అధినేత ఫయూం మృతి

**కర్నూల్ ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్)** ముప్పై ఏళ్ళ కిందట కర్నూలు నగరంలో మొట్టమొదటి సారిగా రికార్డింగ్ స్టూడియో ఏర్పాటు చేసి, హైదరాబాద్, చెన్నయ్ లకు రికార్డింగ్ కోసం వెళ్ళే వారికి వ్యయ్య, ప్రయాసలను తగ్గించిన ప్రముఖ జాజ్ డ్రమ్మర్ షేక్ ఖాజా ఫయూం(57) ఆదివారం రాత్రి మృతి చెందారు. తీవ్రమైన గుండె పోటు రావడంతో చికిత్స అందేలోపే ఆయన మృతి చెందారు. ఫయూం కు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారం క్రితమే కుమార్తె వివాహం ఘనంగా జరిపించారు. ముప్పై ఏళ్ల కిందట కర్నూలు నగరంలో సినిమా ఆర్కెస్ట్రా లలో జాజ్ డ్రమ్మర్ ఆరంగేట్రం చేసి, 7 స్టార్స్ ఆర్కెస్ట్రా ను స్థాపించారు. అటు తర్వాత రికార్డింగ్ స్టూడియో ను ఏర్పాటు చేసి, ఎంతోమంది కళాకారులకు




ఉత్తమ, నాణ్యమైన సంగీతాన్ని, రికార్డింగ్ ను అందించారు. 2016 లో కర్నూలు జిల్లా ఎస్పీ ఆకే రవికృష్ణ ఆద్వర్యంలో నేత్ర దానం పై " చెయ్ చెయ్ చెయ్... నీ కళ్ళను దానం చెయ్" అనే పాటను రికార్డ్ చేసి, కొరియోగ్రఫీ చేసి అందరినీ మెప్పించారు. ఆ పాట అప్పట్లో చాలా వైరల్ అయ్యింది. ఇటీవలే అనగా 2025 జనవరి రెండో వారంలో కోడుమూరు సీఐ తబ్రేజ్ ఆద్వర్యంలో రూపొందించిన "గుడ్ టచ్ - బ్యాడ్ టచ్" అనే వీడియో సాంగ్ ను జిల్లా ఎస్పీ బిందు మాధవ్ విడుదల చేసారు. అంతే కాకుండా జానపద, ఖవాలీ, హిందూ, క్రైస్తవ భక్తి గీతాలను ఎన్నో రికార్డ్ చేసారు. ఎన్నో షార్ట్ ఫిల్మ్ కూడా ఆయన చేసారు. కర్నూలు జిల్లా వాసులే కాకుండా కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాల నుంచి కూడా రికార్డింగ్ కోసం వచ్చేవారు. ఫయుం మరణ వార్త విని కర్నూలు నగర కళాకారులంతా కన్నీటి పర్యంతం అయ్యారు. బెంగుళూరు నుండి వచ్చిన సినీ మ్యూజిక్ డైరెక్టర్ ప్రకాష్ భోరున విలపించారు. భార్యా పిల్లలు, బంధువులు, తోటి కళాకారులు, ఆప్తులు, శ్రేయోభిలషుల మధ్య ఫయూం అంత్యక్రియలు సోమవారం ముగిశాయి.

# వేల్పనూరు పాఠశాలకు ప్రింటర్ కం స్కానర్ వితరణ.




**వెలుగోడు జనవరి 20 రిపబ్లిక్ న్యూస్ :**వెలుగోడు మండల పరిధిలోని వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సోమవారం నాడు 2005 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ కు చెందిన జి వెంకట రామి రెడ్డి కుమారుడు జి శ్రీనాథ్ రెడ్డి (సాఫ్ట్వేర్ ఇంజనీర్ )సుమారు 12 వేల రూపాయలు విలువచేసే ప్రింటర్ కం స్కానర్ను పాఠశాలప్రధానోపాధ్యాయుడు బాబా మస్తాన్ కు అందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో కలిసి జి వెంకటరామిరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి, ఎమ్ శేషయ్య, ఓబులేష్, కే సుబ్బరాయుడు, సురేష్, వెంకటేశ్వర్ రెడ్డి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాజ్యాంగ వ్యతిరేక విధానాలతో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి, పౌరహక్కులకూ ప్రమాదం -సిపిఐ


**కర్నూలు ప్రతినిధి జనవరి 20(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరంలోని అంబేద్కర్ భవన్లో సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల "రాజ్యాంగ పరిరక్షణ" సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా లిబరేషన్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి. శంకర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.బంగార్రావు పాల్గొన్నారు. సౌహార్ద అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సందర్భంగా కామ్రేడ్ వి.శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఏమాత్రం భాగస్వామ్యం లేని ఆర్.ఎస్.ఎస్ సంస్థ అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యానికి కొత్త భాష్యం చెపుతున్నారని, ఇటువంటి శక్తుల చేతుల్లో దేశం ఎక్కువ కాలం ఉంటే దేశం 100 ఏళ్ళు వెనక్కి వెళు




తుందని. అటువంటి లక్ష్యంతోనే మోడీ, అమిత్ షా ల నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తోందని చెప్పారు. ప్రజలు వారి ప్రయత్నాలను తిప్పికొట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనీ, తెలుగు నేలపై నుంచి మతోన్మాద రాజకీయాలను తరిమి కొట్టాలనీ పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి బి బంగార్రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో బిజెపి అధికారంలో లేకపోయినా టిడిపి, జనసేనల భుజాలపై స్వారి చేస్తూ వారి మతోన్మాద రాజకీయాలను ఇక్కడ వ్యాప్తి చేసే విధంగా వ్యవహరిస్తుందనీ, అందుకు సహకరించడం తప్ప నిరాకరించలేని బలహీన పరిస్థితుల్లో టిడిపి జనసేనలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రజలు నిత్యావసరాల నుంచి హక్కుల సాధన వరకూ చైతన్యవంతమైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉదయ్ కిరణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు రమణయ్య, ఏ నాగరాజు, హెచ్ వేమన, పార్టీ కడప జిల్లా నాయకులు బి.ఓబయ్య,చంద్రశేఖర్, అన్నమయ్య జిల్లా నాయకులు విశ్వనాథ్,చెన్నయ్య అనంతపూర్ జిల్లా నాయకులు టీఎస్.వలి, కర్నూలు జిల్లా నాయకులు నాగార్జున, మునిస్వామి తదితరులు ప్రసంగించారు. ఈ సదస్సుకు రాయలసీమ అన్ని జిల్లాల నుండి 200 మంది కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# మహానందీశ్వర దంపతులకు
# వైభవంగా పల్లకీ సేవ





మహానంది, జనవరి 20 , (రిపబ్లిక్ న్యూస్): మహానందిలో కొలువైన మహానందీశ్వర దంపతులకు సోమవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని ,నాగేశ్వర శర్మ, శాంతారాంఘట్టె, హనుమంతశర్మ,అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, అలంకార హారతులు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల పల్లకి ఉత్సవం కన్నులపండువగా సాగింది. పలు ప్రాంతాల భక్తులు పల్లకిని మోస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

# భారతి మిస్సింగ్ కేసును చేధించాలని కుల, ప్రజా, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ఐక్య వేదిక డిమాండ్

కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్) : కల్లూరు మండలం నాయకుల్లు గ్రామంలో జనవరి 1వ తేదీన భారతి ఏ శ్రీలక్ష్మి మిస్సింగ్ కేసును విచారించడంలో పోలీసుల నిర్లక్ష్య ధోరణి నశించాలని, మిస్సింగ్ కేసు విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని నేడు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ...కల్లూరు మండలం నాయకుల్లు గ్రామంలో జనవరి 1వ తేదీన ఉదయం 11 గంటల సమయం నుండి వివాహిత మహిళ భారతి గుప్త నిధులకోసం తవ్వకాలు జరిగినా, మహిళలపై లైంగిక దాడులు జరిగినా పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ నేరాలను అరికట్టడంలో విఫలమయ్యారు. కావున భారతి అదృశ్య కేసును మహిళా పోలీసు ఉన్నతాధికారితో విచారణ జరిపించి వాస్తవాలు బహిర్గతం చేయాలని తమరిని సవినయంగా కోరుచున్నాము.

నాయకల్లు గ్రామంలో కొంతమందికి వున్న రాజకీయ పలుకుబడివల్ల విచారణకు నోచుకోని పలు నేరాల కేసులు.




1. ఉలిందకొండ పెట్రోల్ బంకులో దోపిడీ చేసి అందులో పనిచేస్తున్న అబ్బాయిని చంపిన సంఘటన.
2. తెలంగాణ రాష్ట్రం ఉండవల్లి మండలం కంచుపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే శిఖామణి అల్లుడిని చంపిన సంఘటన.
3. వెల్దుర్తి మండలం అల్లుగుండు దగ్గర బస్సు దోపిడీ చేసిన సంఘటన, సంఘటనను చూసిన ప్రత్యక్ష సాక్షిని నరికి చంపిన సంఘటన.
4. కిరాయి తీసుకొని చిందుకూరు శివరామిరెడ్డిని చంపిన సంఘటన.
5. నాయకల్లు దళితుడైన సుంకన్నను కొట్టి చంపిన సంఘటన.
6. డోన్, బేతంచర్ల మండలాలలో పొలాల్లో మోటార్ల దొంగతనాలు చేసిన సంఘటన. మరియు నాయకల్లు గ్రామంలో గుప్త నిధుల కోసం జరిపిన తవ్వకాల కేసులు.

ఈ కార్యక్రమంలో పట్నం రాజేశ్వరి,శేషఫణి,ఎరుకల రాజు,నంది విజయలక్ష్మి, కె జయన్న,క్రాంతి కుమార్, యం.అశోక్ కుమార్,తాటికొండ కుళ్ళయప్ప,నక్కలమిట్ట శ్రీనివాసులు,కైలాష్ నాయక్,భారత్ కుమార్ ఆచారి,పగడాల ఆనంద్ బాబు,ఇక్బాల్, భాస్కర్,భారతమ్మ,పాలెం రాధ,సుంకమ్మ,ఎలిషమ్మ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ జామ్

### - పెద్ద వాహనాల రాకపోకలకు అంతరాయం
### - పోలీసుల రాకతో యధావిధిగా కొనసాగిన రాకపోకలు

**మహానంది, జనవరి 20, ( రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల నుంచి గిద్ద-లూరు వెళ్లే నల్లమల ఘాట్ రోడ్డులో రెండు లారీలు ఒకేసారి మరమ్మతుకు గురి కావడంతో ట్రాఫిక్ జామ్ నెలకొన్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గిద్దలూరు వైపు నుంచి వస్తున్న రెండు లారీలు ఎస్ టర్నింగ్ వద్ద ఒకేసారి మరమ్మత్తులకు గురయ్యాయి. ఒక లారీ టైర్ పంక్చర్ కాగా, మరోలారికి బ్రేక్ డౌన్ అయింది.



దీంతో చిన్నచిన్న కార్లు మినహా పెద్ద లారీలు, ఇతర భారీ వాహనాలు వెళ్ళలేని పరిస్థితి నెలకొనడంతో ఘాట్ రోడ్డులో వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న గిద్దలూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దడంతో యధావిధిగా వాహనాల రాకపోకలు సాగాయి.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావటానికి నారా చంద్రబాబునాయుడు కృషి నారా లోకేష్ రెక్కల కష్టమే కారణం

**-జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడి.**

**కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో గత 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీల గెలుపు, ప్రభుత్వం ఏర్పాటుకు ప్రధాన కారణం తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ రెక్కల కష్టమే ప్రధానకారణమనీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడించారు. ఈ రోజు పత్తికొండ నియోజకవర్గం, క్రిష్ణగిరి మండలం, కంబాలపాడు గ్రామంలో పార్టీ శాసనసభ్యులు కె.యి. శ్యాముకుమార్ అధ్వర్యంలో జరిగిన జరిగిన ముఖ్యనేతల సమావేశానికి హాజరైన సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకనాడు పత్తికొండ నియోజకవర్గం అంటే వెనుకబడిన ప్రాంతమనీ, కక్ష్యలు, కార్పణ్యాలతో ఉండేదనీ అయితే నేడు పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధికి మారుపేరుగా మారబోతుందనీ తెలియజేస్తూ, ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పత్తికొండ నియోజకసర్గం పర్యటనకు వచ్చిన సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధికై ఎన్నో హామీలు ఇవ్వడం జరిగిందనీ, ముఖ్యంగా శాసనసభ్యులు కె.యి. శ్యామ్ కుమార్ గారు శ్రీ నారా లోకేష్ గారితో ఉన్న చనువుతో నియోజకవర్గంలో సాగుటీరు, సి.సి.రోడ్లు, గోకులాల నిర్మాణాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికోసం నిధులను తెచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చుచేయడం జరిగుతుందనీ, ఇప్పటికే ఒక్క క్రిష్ణగిరి మండలంలోనే దాదాపు రూ.31.75 కోట్ల అభివృద్ధి పనులను ఈ ఏడు మాసాలలో ఖర్చు చేయడం జరిగిందనీ, దీనికి కె.యి. శ్యామ్ పట్టుదల కృషి కారణమని వివరించారు. అలాగే మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు కె.యి. కృష్ణమూర్తి తన హయాంలో నియోజకవర్గంలో



చెరువులకు నీటిని నింపు బీడు బూములను సాగులోకి తీసుకొని రావడమేకాగా ఎన్నో గ్రామాలకు త్రాగునీటి సమస్యను తీర్చడం జరిగిందనీ, అసలు కె.యి. కుటుంభమంటేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఒక బ్రాండుగా ఉన్నారని అన్నారు.రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడానికి తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ గారు చేసిన కృషిని ఎవ్వరూ కాదనలేరనీ, సుదీర్ఘపాదయాత్ర చేసి గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి సమస్యలను ఆకలింపు చేసుకొని ఒక పక్క రాక్షస పాలన సాగించినటువంటి వై.యస్. జగన్మోహన్రెడ్డి బ్రిటీష్ కాలంనాటి జి.ఒ. నెం. 1 తీసుకొని వచ్చి వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారనీ, దానిని శ్రీ లోకేష్ దీటుగా ఎదుర్కొని ప్రజలతో మమేకమై, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అండగా నిలిచి మే 13, 2024న జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ఘణవిజయం సాధించడంలో వారి రెక్కల కష్టం ఎంతో ఉందనీ గుర్తుచేశారు. అలాగే నారా చంద్రబాబునాయుడు గారు ప్రజలకోసం ఎన్నో కష్టాలు ఎదర్కొన్నారనీ, చివరకు జగన్ కుటిల రాజకీయాలలో బాగంగా జైలుకు కూడా వెళ్లి రావడం జరిగిందనీ, లోకేష్, చంద్రబాబు పోరాటాల కారణంగానే నేడు రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం టిడిపి, జనసేన, బి.జె.పి. కూటమి అధికారంలో ఉన్నదనీ, రాబోయే రోజులలో కూడా కూటమి ప్రభుత్వం కొనసాగుతుందనీ, ఇందులో వై.సి.పి. వారు ఎన్ని కుట్రలు చేసినా ఈ కూటమి ప్రభుత్వాన్ని ఏమీ చేసుకోలేదనీ తెలియజేశారు.

త్వరలోనే పత్తికొండ నియోజకవర్గం మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పొందనున్నదనీ, ముఖ్యంగా టాటా, రిలయన్స్ బయోగ్యాస్, యన్.టి.పి.సి. పవర్ వంటి వాటిని తీసుకొని వచ్చి ప్రజలకు మరిన్ని సేవలు అందించడం జరుగుతుందనీ వివరించారు. కార్యక్రమంలో డా., కె.వి. సుబ్బారెడ్డి, పత్తికొండ నియోజకవర్గం నాయకులు యం. సుబ్బరాయుడు, యల్.వి. ప్రసాద్, యస్కో, నబీ, శ్రీరాములు, పుల్లయ్య, మొదలగు వారు పాల్గొన్నారు.

# జోహార పురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో కుష్ట గ్రస్తులను గుర్తించే కార్యక్రమం

కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు పట్టణములో జోహార పురం - 2 మేరీడియన్ ఫంక్షన్ హాల్ పట్టణ ఆరోగ్య కేంద్రము లో ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమము ప్రారంభించడము కార్యక్రమమునకు జిల్లా వైద్యాధి కారి డాక్టర్ పి .శాంతి కళ మాట్లాడుతూ 20.01.2025 నుండి 02.02.2025 వరకు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతములో కుష్టు వ్యాధి పై ఇంటింటి సర్వే జరుగుతుందని తెలియ చేసినారు. కుటుంబములోని మహిళలను మరియు పురుష వాల%శీ%టీర్స్ పురుషులను భౌతికంగా పరీక్ష చేస్తారు. కుష్టు అనుమానిత లక్షణములు ఉంటే ఆరోగ్య కేంద్రము లోని వైద్యాధి వ్యాధి నిర్ధారణ చేసి ఎమ్. డి.టీ. మందులు ఉచితంగా అందజేస్తారని తెలియజేసినారు. జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు టీ.బి. అధికారి డాక్టర్




యెల్ . భాస్కర్ మాట్లాడుతూ చర్మము పై స్పర్శ లేని మచ్చలు, చెవుల పై కణితలు, చేతుల నుండి వస్తువులు జారిపోవడము, కాళ్ళలో పుండ్లు, చెప్పులు జారిపోవడం మొదలగు నవి కుష్టు వ్యాధి లక్షణములని తెలిపినారు. జిల్లా న్యూక్లియస్ అధికారి డాక్టర్ జి. మల్లికార్జున రెడ్డి గారు మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతము లోని కుష్టు వ్యాధి అనుమానితులు ప్రభుత్వ ఆసుపత్రి, ఓ.పి. నెంబర్ 37 లో పరీక్ష చేయించు కోవాలని తెలియజేసినరు. అంగ వైకల్యము వున్న వారికి శస్త్ర చికిత్సలు ప్రభుత్వము వారు ఉచితంగా చేయిస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, ఓ.పి. నెంబర్ 37 వార్డ్ డాక్టర్ రమశిరీష గారు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రము డాక్టర్ జి. మాధవి కుష్టు రోగుల పట్ల సమాజము లో చిన్న చూపు, వివక్ష చూపరాదన్నారు. కార్యక్రమము లో డాక్టర్ పి. శాంతి కళ ,డాక్టర్ యెల్ . భాస్కర్ , డాక్టర్ జి. మల్లికార్జున రెడ్డి , డాక్టర్ రమశిరీష,, డాక్టర్ జి. మాధవి గారు, రెడ్డి బాబు ఫిజియోథెరపిస్ట్, డి.పి.ఎమ్.ఓ. జి విజయ ప్రకాష్, వై. సుబ్రమణ్యం, వెంకట నారాయణ, పట్టణ ఆరోగ్య కేంద్రము లోని ఏ.యెన్.యెమ్ లు మరియు ఆశా కార్యకర్తలు, మగ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వైసీపీ మండల అధ్యక్షునిగా అంబాల ప్రభాకర్ రెడ్డి ఎన్నిక.



వెలుగోడు జనవరి 20 రిపబ్లిక్ న్యూస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెలుగోడు మండల అధ్యక్షునిగా అంబాల ప్రభాకర్ రెడ్డిని మరో మారు ఎన్నిక చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షంషీర్ అలీ, ఇలియాస్ ఖాన్, జె వలి ,ఆరిఫ్ లు అంబాల ప్రభాకర్ రెడ్డిని దృశ్యాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత అంబల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి మరో మారు తనను మండలాధ్యక్షుడుగా ఎన్నిక చేసినందుకు పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు అన్ని విధాలుగా సహకరించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కి నాయకులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ బాలిక దినోత్సవ వక్తృత్వ పోటీలు

**-ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో**

**- ఈనెల 24వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో.**

**- 7,8,9,10 తరగతుల బాలికలు పాల్గొనవచ్చు.**

**నంద్యాల జనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :**

ఈనెల 24వ తేదీ జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం, మహిళ వైద్యుల విభాగం ఆధ్వర్యంలో 24వ తేదీ శుక్రవారం ఉదయం 10:00 నుండి రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఏడు, ఎనిమిది,తొమ్మిది,పది తరగతులలో చదివే బాలికల కోసం వక్తృత పోటీలను నిర్వహించడం జరుగుతుంది.

సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలు, వాటిని ఎలా తొలగించాలి, బాలికల విద్య, వారి హక్కులు కాపాడాల్సిన ఆవశ్యకతపై అవగాహన పెంచే దిశగా ఈ పోటీలు జరుగుతాయి.తెలుగు, ఆంగ్ల భాషలలో వేరువేరుగా ఈ పోటీలు ఉంటాయి. ఒక విద్యార్థి ఒక భాషలో మాత్రమే పాల్గొనవలసి ఉంటుంది. రెండు భాషలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు రెండు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుంది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం అందజేయబడుతుంది. వక్తృత్వపు పోటీ అంశం: ఆంగ్లంలో "డిగ్నిటీ ఆఫ్ గర్ల్స్"తెలుగులో "బాలికల గౌరవం". గా తెలిపారు.

# వెలుగోడు మండలంలో ఆశాజనకంగా జొన్న

**ఏఓ పవన్ కుమార్.**

**వెలుగోడు జనవరి 20 రిపబ్లిక్ న్యూస్**
వెలుగోడు మండలం రేగడగూడూరు గ్రామం నందు రబిలో పంట నమోదు చేసిన క్షేత్రాలు సూపర్ చెక్ మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ పంట నమోదు చేసుకోవడానికి ఫిబ్రవరి 25వ తారీకు చివరి తేదీ అని, రైతులందరూ తప్పక పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. రేగడగూడూరు నందు సాగుచేసిన జొన్న పంటను పరిశీలించి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని, మినుము,శనగ లో తెల్లవారుజామున ఉష్ణోగ్రతలు తక్కువగా



ఉన్నందువల్ల చలి మంచుకు పైరు దెబ్బ తినే అవకాశం ఉన్నందున రైతులు నీటి తడులు పది రోజుల వ్యవధిలో ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మి ప్రసన్న పలువూరు రైతులు పాల్గొన్నారు.

**ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు ప్రదర్శన..**
వెలుగోడు మండల స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు స్టాల్ ను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి మరియు ఇతర మండల స్థాయి అధికారులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రకృతి సేద్యంతో పండించిన ఆకుకూరలు కూరగాయలు మండలంలోని గుంత కందాల వెలుగోడు బోయరేవుల గ్రామాల్లో అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీర్ఘకాలిక రుగ్మత్తులు ఆరోగ్య సమస్యలు ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తుల ద్వారా తగ్గుతాయని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి..!

**-పిజిఆర్ఎస్ కు 152 దరఖాస్తులు.**

**-దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే రావాలి.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**నంద్యాల జనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అధికారి తన లాగిన్ లో ఉన్న అర్జీలను అదే రోజు చూసి యాక్సెప్ట్ చేయడం లేదా సంబంధిత శాఖకు ఫార్వర్డ్ చేయాలన్నారు. ఇంకా 183 దరఖాస్తులును వ్యూ చేయలేదని చూడ్డానికి ఇబ్బంది ఏంటని కలెక్టర్ ప్రశ్నించారు. డివిజన్, మండలం, మున్సిపాలిటీలలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార అర్జీలను ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు మినిట్స్ కాపీలను జిల్లా కేంద్రంలోని పిజిఆర్ఎస్ నోడల్ అధికారికి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు స్వీకరించిన అర్జీలను కూడా పిజిఆర్ఎస్ లాగిన్ లో తప్పనిసరిగా నమోదు చేసే బాధ్యత సంబంధిత తాసిల్దార్లు తీసుకోవాలన్నారు.

పాణ్యం, డోన్, శ్రీశైలం నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు స్వీకరించిన దరఖాస్తులు నమోదవుతున్నాయని సంబంధిత నియోజకవర్గ తాసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అభివృద్ధి సూచికల్లోని ఏ పారామీటర్ లో ప్రగతి సాధించకపోయినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. జిల్లాను టాప్ టెన్ లో పెట్టేందుకు ప్రయత్నించాలని కలెక్టర్ సూచించారు. ఇకనుండి కార్యాలయపు దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే రావాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ మేరకు జిల్లా అధికారులందరూ



దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే పంపాలని లేనిపక్షంలో ఏ దస్త్రాన్ని స్వీకరించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ రీసర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పిజిఆర్ఎస్ పోర్టల్ లో నమోదు నమోదు చేయడంతో పాటు తక్షణమే పూర్తి చేయాలన్నారు. నంద్యాల, పాణ్యంలలో అధిక దరఖాస్తులు ఉన్నాయని ప్రత్యేక శ్రద్ధతో, నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.

1) మిడుతూరు మండలం అలగనూరు గ్రామానికి చెందిన రైతు బోయ వెంకటసుబ్బయ్య తనకు గ్రామ పొలిమేరలో సర్వే నంబర్ 143, 142 లో 4.08 సెంట్ల పొలం ఉన్నదని నీరు పారించుకునేందుకు ఎస్సాఆర్బిసి కెనాల్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇస్తే తనతో పాటు మరి కొంత మంది రైతులను ఆదుకున్న వారవుతారని కోరుతూ దరఖాస్తు సమర్పించుకున్నారు.

2) ఆళ్లగడ్డ మండలం సద్దాం కాలనీలో నివాసం ఉంటున్న లక్ష్మీదేవి తన భర్త అనారోగ్య కారణంగా మరణించారని గత నాలుగు సంవత్సరాల నుండి బీమా ఆర్థిక సహాయం పెండింగ్ లో ఉందని చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

3) పగిడ్యాల మండల క్రీడా కేంద్రంలో పనిచేస్తున్న వాచ్మెన్, స్వీపర్ లకు 2023 డిసెంబర్ నుండి వేతనాలు రావడం లేదని వేతనాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 152 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఏల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.




## భారీ అంచనాలు పెంచుతున్న తండేల్

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య -సాయిపల్లవి కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇప్పటికే లవ్ స్టోరీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ స్టార్ యాక్టర్లు ప్రస్తుతం తండేల్‌లో నటిస్తున్నారు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం చందూ మొండేటి డైరెక్షన్‌లో తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. అయితే తాజాగా మరో క్రేజీ నిర్ణయాన్ని తీసుకున్నారన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. తండేల్ మలయాళం వెర్షన్‌ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుండగా.. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందట. సాయిపల్లవికి మలయాళంలో సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఒకవేళ ఇదే నిజమైతే తండేల్ సినిమాకు మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్లు పెరుగుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. తండేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ఆకట్టుకుంటోన్న ‘భైరవం’ టీజర్

టాలీవుడ్ యంగ్ హీరోలు మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ కీలక పాత్రల్లో విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్నచిత్రం ‘భైరవం’. తాజాగా ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌లో మనోజ్, రోహిత్, శ్రీనివాస్ ముగ్గురి హైవోల్టేజీ యాక్షన్ సీన్స్‌తో అదరగొట్టారు.

వారాహి గుడి, ఒక ఊరు నేపథ్యంలో యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుందని టీజర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఇక ఈ ముగ్గురు హీరోల పక్కన దివ్య పిళ్ళై, అదితి శంకర్, ఆనంది కథానాయికలుగా నటించారు. అలాగే జయసుధ, ప్రియమణి కీలక పాత్రలో కనిపించనున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మించిన ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల సంగీతం అందించారు.




## శివుడి పాత్రలో అక్షయ్‌కుమార్ ఆకట్టుకుంటున్న కన్నప్ప లుక్

ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా ఈ సినిమా నుంచి బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ సినిమాలో అక్షయ్ కుమార్ పరమేశ్వరుడి పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది. ముల్లోకాలు ఏలే పరమేశ్వరుడు భక్తికి మాత్రం దాసుడు అంటూ అక్షయ్ శివుడి రూపంలో ఉన్న అక్షయ్ ఫస్ట్ లుక్‌ని పంచుకుంది.




## టాలీవుడ్‌లో విషాదం.. విజయ రంగరాజు మృతి

**తెలుగు సినీ పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది.** ప్రముఖ నటుడు విజయ రంగరాజు మృతి చెందారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అకస్మాత్తుగా ఆయనకు గుండెపోటు రావడంతో రంగరాజు మరణించినట్లు సమాచారం. ఇక రంగరాజు మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ఆయనకు సంతాపం ప్రకటిస్తున్నారు. విజయ రంగరాజు అసలు పేరు రాజ్ కుమార్. ఆయన చెన్నైలో రంగస్థల కళాకారునిగా అనేక నాటకాలలో నటించారు. ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. బాపు దర్శకత్వంలో వచ్చిన ‘సీతా కళ్యాణం’ రంగరాజుకు నటుడిగా మొదటి సినిమా. అయితే అతడికి గుర్తింపు లభించింది మాత్రం బాలకృష్ణ హీరోగా వచ్చిన భైరవ ద్వీపం సినిమా ద్వారా. ఈ సినిమాలో అతడి నటనకు మంచి మర్కులు పడడమే కాకుండా సినిమాల్లో ఫుల్ బిజీగా మారిపోయాడు. నటుడిగా, ఫైట్ మాస్టర్‌గా, ఫైటర్‌గా, విలన్‌గా అన్ని భాషల్లో కలుపుకుని దాదాపు ఐదు వేలకు పైగా సినిమాల్లో ఆయన పనిచేశారు. గోపీచంద్ నటించిన ‘యజ్ఞం’ సినిమాలో ఆయన విలన్‌గా నటించడం అతడి కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ అని పలు ఇంటర్వ్యూలలో ఆయన చెప్పుకోచ్చాడు.



## మీనాక్షికి ఫస్ట్ క్రష్ అతడే



సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో హిట్టు అందుకొని వరుస హిట్లతో ఇండస్ట్రీలో దూసుకుపోతున్న స్టార్ హీరోయిన్ మీనాక్షి చౌదరి. అయితే తను ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచినప్పటి నుండి ఎవరో ఒక హీరోతో డేటింగ్ లో ఉందని, ఇంకో హీరోతో పెళ్లి అని ఏదో ఒక పుకార్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇంతకీ మీనాక్షి లైఫ్ లో లవ్ ఉందా? ఆమెకు ఎవరంటే ఇష్టం? వీటిపై ఆమె ఏమన్నారు అంటే.. తనపై వస్తున్న రూమర్స్ ని ఖండిస్తూనే మీనాక్షి తన లవ్ లైఫ్ గురించి చెప్పేసింది. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. “ ప్రస్తుతం అయితే నా ఫోకస్ అంత సినిమాలపైనే ఉంది. స్కూల్ లేదా కాలేజీలో స్టూడెంట్స్ కు కచ్చితంగా టీచర్లపై క్రష్ ఉంటుంది. నాక్కూడా అలాంటిదే ఉంది. నేను 9వ తరగతి చదువుతున్నప్పుడు నా క్లాస్ లో ఓ టీచర్ అంటే చాలా ఇష్టం. టోటల్ క్లాస్ మొత్తం అతడ్ని ఇష్టపడేది. నాకైతే ఇంకా ఎక్కువ ఇష్టం. అదే నా ఫస్ట్ క్రష్ అండ్ లవ్.” అంటూ తన ఫస్ట్ క్రష్ ని రివీల్ చేసింది. మాటలు కొనసాగిస్తూ.. “ నాకు ఆ తర్వాత మళ్లీ ప్రేమలో పడేంత టైమ్ దొరకలేదు. మరీ ముఖ్యంగా మెడిసిన్ చదువు వల్ల ప్రేమకు పూర్తిగా దూరమయ్యాను. కాలేజీ లైఫ్ లో ఎలాంటి లవ్ లేదు. చదువుతోనే సరిపోయింది. పైగా మెడికల్ కాలేజీ కదా ఒత్తిడి చాలా ఎక్కువగా ఉండేది. ఎప్పుడూ చదువే. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత కూడా నేను ఎవరి ప్రేమలో పడలేదు. కెరీర్ పై మాత్రమే ఫోకస్ పెడుతూ వస్తున్నాను. ఇప్పుడిప్పుడే సెటిల్ అవుతున్నకాబట్టి ప్రేమ, పెళ్ళికి టైమ్ ఉంది. ప్రస్తుతానికి సినిమాలే నా లోకం” అంటూ ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది.



## బిగ్‌బాస్‌షోకుగుడ్‌బై చెప్పిన కన్నడ హీరో సుదీప్.

హాలీవుడ్ షో బిగ్ బ్రదర్‌కి మాతృకగా వచ్చిన బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్‌కి ఇండియా అంతటా ఫ్యాన్స్ ఉన్న సంగతి తెలిసిందే. తెలుగు, హిందీలోనే కాకుండా తమిళం, కన్నడలోను ఈ షో టాప్ రియాలిటీ షోలలో ఒకటిగా నిలిచింది. అయితే కన్నడ బిగ్ బాస్ షోకి సంబంధించి హోస్ట్‌గా చేస్తున్న స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఈ షోకి తాను ఇకపై హోస్ట్‌గా చేయనని వెల్లడించాడు. ఈ సందర్భంగా ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. కన్నడలో బిగ్‌బాస్ షో స్టార్ట్ అయినప్పటి నుంచి హోస్ట్‌గా కిచ్చా సుదీప్ ఉన్నాడు. 2013లో ఈ షో స్టార్ట్ అవ్వగా.. ఇప్పటివరకు 11 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకుంది. ఇందులో 11 సీజన్‌లకు సుదీప్ హోస్ట్‌గా వ్యవహరించి ప్రేక్షకులను అలరించాడు. అయితే ఈ స్టార్ నటుడు తాజాగా కన్నడ బిగ్ బాస్‌కి దూరమవుతున్నట్లు ప్రకటించాడు. ”గత 11 సీజన్ల నుంచి నేను ఇష్టంతో పాటు ఎంజాయ్ చేసిన కార్యక్రమం బిగ్‌బాస్. ఈ షోకి హోస్ట్‌గా చేసిన నాపై మీరు చూపించిన ప్రేమకి ధన్యవాదాలు. త్వరలో జరుగనున్న ఫినాలేతో బిగ్ బాస్‌తో నా ప్రయాణం ముగుస్తుంది. వ్యాఖ్యతగా నా శక్తి మేరకు మీ అందరినీ ఎంటర్‌టైన్ చేశానని ఆశిస్తున్నాను. ఇది మరపురాని ప్రయాణం, నాకు సాధ్యమైనంతవరకూ ఉన్నతంగా దీనిని కొనసాగించా. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన కలర్స్ కన్నడ టీవీకి వారికి ధన్యవాదాలు. ప్రేమతో మీ కే” అంటూ రాసుకోచ్చాడు సుదీప్.

# పోలీసు"ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

# కార్యక్రమానికి 120 ఫిర్యాదులు

### విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం




**నంద్యాల క్రైం, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదిదారుల నుంచి 120 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

## కర్నూలు జిల్లా కలెక్టర్ ఆప్టా డైరీ కేలండర్ ఆవిష్కరణ



**కర్నూల్లో ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) 2025 డైరీ మరియు కేలండర్ జిల్లా కలెక్టర్ శ్రీ పి రంజిత్ భాష గారిచే ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అయినది. తల్లి తండ్రులు తరువాత గురువు లదే ఉన్నత స్థానం. తాను ఈ స్థాయి కి రావడం లో గురువుల ప్రోత్సాహం మరియు వారి ఆదరణ ఏంతో కీలకమైనవి అని అన్నారు.ఈ కార్యక్రమము లో ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు, రాష్ట్ర నాయకులు పి రాజసాగర్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సేవా లాల్ నాయక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిమహమ్మద్ రఫీ , సీనియర్ నాయకుడు మహబూబ్ భాష పాల్గొన్నారు.

## "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కలిసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి




కల్లూరు : ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్):కల్లూరు మండలం బస్తీపాడు గ్రామంలో కే.రామ్మోహన్ రెడ్డి 20 సంవత్సరాలుగా "చౌక (రెషన్) దుకాణం" పౌర సరఫరాల సంస్థ నకు డీలర్ పని చేస్తున్నారు.. ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక టీడీపీ నాయకులు దౌర్జన్యంగా రేషన్ డీలర్లను తొలగించడానికి అక్రమ కుట్రలు చేస్తున్నారు. డీలర్ కే.రామ్మోహన్ రెడ్డి పంచనామలో ఆవాస్తవిక సరుకుల తేడాను పొందుపరిచి షోకాజ్ నోటీసులు జారీ చేసి వీరిపై దౌర్జన్యం చేశారు.. అనంతరం అందరి సమక్షంలో వీ.ఆర్.ఓ. సరుకులు స్వాధీనం చేసుకొనుటకు సరి చూస్తుండగా డీలర్ మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పై టిడిపి నాయకులు దాడి చేశారు.. విషయం తెలుసుకున్న నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కలిసి తగు చర్యలు తీసుకోవాలి అని అర్జీ అందజేశారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు..

## కర్నూలు జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్




**కర్నూలు ప్రతినిధి జనవరి 20 రిపబ్లిక్ న్యూస్** కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ బదిలీ అయ్యారు. నూతన ఎస్పీగా 2012 ఐపీఎస్ బ్యాచకు ఆ చెందిన విక్రాంత్ పాటిల్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన కాకినాడ జిల్లా ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. త్వరలో కర్నూలు జిల్లా నూతన ఎస్పీగా విక్రాంత్ బాధ్యతలు చేపట్టనున్నారు. బిందుమాధవ్ కాకినాడ ఎస్పీగా నియమితులయ్యారు

## శ్రీవారి భక్తులకు మసాలా వడలు...

### అన్నప్రసాదం మెనూలో మరో ఐటమ్



**జనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :** శ్రీవారి భక్తులకు మరింత రుచికరంగా అన్నప్రసాదాలు అందించాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి నిర్ణయించింది. అన్నప్రసాదం మెనూలో అదనంగా మరో ఐటమ్ పెంచాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, మెనూలో మార్పులు చేశారు. కొత్తగా మసాలా వడలు వడ్డించాలని నిర్ణయించారు. ట్రయల్ రన్ లో భాగంగా నేడు ఐదు వేల మసాలా వడలను భక్తులకు వడ్డించారు. ఉల్లి, వెల్లుల్లి లేకుండానే ఈ మసాలా వడలు తయారు చేశారు. కాగా, కొన్ని రోజుల పాటు పరిశీలించి, లోటుపాట్లను సవరించుకుని పూర్తి స్థాయిలో మెనూకి రూపకల్పన చేయనున్నారు. ఈ మేరకు టీటీడీ కసరత్తులు చేస్తోంది. త్వరలోనే వడలతో కూడిన కొత్త మెనూను టీటీడీ చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం...

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 78 ఫిర్యాదులు . వృద్దుల వద్దకు వెళ్ళి ఫిర్యాదులు స్వీకరించి భరోసా కల్పించిన కర్నూలు జిల్లా ఎస్పీ




కర్నూలు ప్రతినిధి జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్) కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 78 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) కర్నూలు కు చెందిన హసీనా బేగం, మహబూబ్ భాషా కలిసి కర్నూలులోని , మద్దూర్ నగర్ లో జాబ్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నారు. బెంగుళూరు లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని రూ. 1 లక్ష 80 వేలు తీసుకొని మోసం చేశారని కర్నూలు , ఎల్బీఎస్ నగర్ కు చెందిన వీర అరుణ్ కుమార్ ఫిర్యాదు చేశారు.

2) 30 గొర్రెలు దొంగతనం చేసిన బాలు, నాగరాజు, దుబ్బ రామకృష్ణల పై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని సి.బెలగల్ మండలం, పోలుకల్లు గ్రామానికి చెందిన పలుదొడ్డి జమ్మన్న ఫిర్యాదు చేశారు.

3) కుమారుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు, సోమిశెట్టి నగర్ కు చెందిన రామయ్య ఫిర్యాదు చేశారు.

4) మా కుమార్తె చనిపోయింది. ఇద్దరు కుమార్తెలకు ఆస్తి ఇవ్వకుండా నా అల్లుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కొత్తపల్లి మండలం, నందికుంటగ్రామం కు చెందిన జి. వెంకటలక్షమమ్మ ఫిర్యాదు చేశారు.

5) నాకు తెలియకుండానే నా పేరు మీద రూ. 1 లక్ష గొర్రెల లోన్ తీసుకొని బ్యాంకులో పని చేసే చంద్ర, చాంథ్ భాషా లు కలిసి మోసం చేశారని దేవనకొండ మండలం, బండగట్టు గ్రామానికి చెందిన అరుణమ్మ ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.

ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

### బ్రాహ్మణకొట్కూరు, బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో

## డ్రోన్ కెమెరాలతో నిఘా

**చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా**




నంద్యాల క్రైం, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్, నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం సూచనలతో బ్రాహ్మణకొట్కూరు గ్రామ శివారులలో నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించడం జరిగింది. ఇప్పటికే డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగింది. ఘటనా స్థలాలకు వెళ్లకుండా ఉన్నచోటు నుంచే నేరాలను పసిగట్టడం జరుగుచున్నది. అలాగే బ్రాహ్మణకొట్కూరు బస్టాండ్ నందు మీటింగ్ కండక్ట్ చేసి, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పైన, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం జరిగినది.

## వృద్ధుడిపై దాడి.. ఇద్దరు యువకుల అరెస్టు

బండి ఆత్మకూరు, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్):- మండల కేంద్రం బండి ఆత్మకూరుకు చెందిన దేవదాసు అని వృద్ధుడిపై గుర్తుతెలియని వ్యక్తులు ఈనెల 13న దాడి చేసినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. దేవదాసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా పరమటూరు గ్రామానికి చెందిన హరీష్, సుదీర్ అనే ఇద్దరు యువకులు వృద్ధుడిపై దాడి చేసినట్లు వెల్లడైందన్నారు. వీరు ఇరువురు పొలం దగ్గర ఉన్న దేవదాసును డబ్బులు ఇవ్వాలని బెదిరించి లేకుంటే చంపుతామని భయపెట్టడంతో పాటు చేతిలో ఉన్న కర్ర తీసుకొని ఆ వృద్ధుడిపై విచక్షణ రహితంగా దాడి చేయడంతో ఆయనకి బలమైన రక్త గాయం అయిందని ఎస్ఐ తెలిపారు. ఆ తర్వాత ఆ వృద్ధుడి వద్దనున్న రూ 1300 నగదు ఎత్తుకెళ్లారనీ తెలిపారు. ఈ క్రమంలో రాబడిన సమాచారం మేరకు సోమవారం ఉదయము నంద్యాల రూరల్ సిఐ శ్రీనివాస రెడ్డి, తాము సిబ్బందితో కలిసి సంత జుటూరు పికప్ ఆనకట్ట వద్ద ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుంచి రూ 1100 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించినట్లు చెప్పారు.

# ఎంఎస్ఎంఇ యూనిట్ల సర్వే పూర్తి చేయండి.


**-వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**నంద్యాల జనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :** జిల్లాలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల సంబంధించి పెండింగ్లో ఉన్న సర్వేను ఈ నెల 31వ తేదీలోగా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లతో పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీవోలను ఆదేశించారు. జిల్లాలో ఇంకా 65 వేల యూనిట్ల సర్వే పెండింగ్ ఉందని సచివాలయ సర్వే వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా కమర్షియల్ విద్యుత్ యూనిట్లకు సంబంధించిన డేటాను పంపామని గ్రామ/వార్డు సచివాలయాల వారీగా విభజించి సర్వేలను పూర్తి చేయాలని ఎంపీడీఓ, తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి.15 నుండి 50 సంవత్సరాలలోపు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని స్వయం సహాయక బృందాల సభ్యులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమం కింద నిర్వహిస్తున్న వయోజన విద్యా కేంద్రాలు ఈనెల 23 నుండి ప్రారంభమవుతాయన్నారు. ప్రతి 10 మంది నిరక్షరాసులైన వయోజలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఒక వాలంటరీ టీచర్ ఉంటారని.... సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు నిర్వహించే ఈ కేంద్రాలను జిల్లా అధికారులు సందర్శించి ప్రోత్సహించాలన్నారు. మార్చి 31వ తేదీలోగా 26,000 మంది నిరక్షరాస్యులకు తెలుగులో సంతకం పెట్టడమే కాకుండా అక్షరాలను గుర్తుపట్టేలా నేర్పించాలన్నారు. మార్చి 31 తర్వాత నిర్వహించే ఓపెన్ స్కూల్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా శిక్షణనివ్వాలన్నారు.

# అసంఘటిత కార్మికులు ఈ- శ్రామ్ పోర్టల్ రిజిస్ట్రేషన్ చేసుకోండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**నంద్యాల జనవరి 20( రిపబ్లిక్ న్యూస్) :** అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు ఈ- శ్రామ్ పోర్టల్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అసంఘటిత కార్మికులందరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భవన కార్మికులు, వలస కార్మికులు, ఇండ్లలో పనిచేసేవారు, వ్యవసాయ కూలీలు, వీధి వ్యాపారస్తులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, మత్స్య కార్మికులు, ఉపాధి వేతనదారులు, లఘు వ్యాపారస్తులు తదితర కార్మికులందరూ ఈ- శ్రామ్ పోర్టల్ లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటనలు జరిగితే ఒక్కొక్క వ్యక్తికి రెండు లక్షల రూపాయల పరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎనిమిది మంది కార్మికులకు 16 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందన్నారు. ఇంకా 5,20,274 మంది రిజిస్టర్ చేసుకోవాల్సి ఉందని ఇందుకు సంబంధిత అధికారులందరూ ప్రత్యేక దృష్టి సాధించి సంఘటిత కార్మికులను నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com